ద్రావిడ విశ్వవిద్యాలయ యుజి/పిజి విద్యార్థులకు 2017-18 సంవత్సరానికి గాను అగష్టు 3వ తేదీ నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంకాలం 4 గంటల నుండి 5 గంటల వరకు యుజిసి - నెట్ / సెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని యుజిసి కోఆర్డినేటర్ డా.విజయవర్ధిని తెలిపారు. కోచింగ్‌కు క్రమం తప్పకుండా వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు కోచింగ్ పూర్తైన తరువాత అయా సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్‌ను ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు అచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ.... కుప్పం పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ద్రావిడ విశ్వవిద్యాలయంలో యుజి/పిజి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు సుదూర పట్టణ ప్రాంతాలకు వెళ్ళి పోటీ పరీక్షలకు తర్ఫీదు కావడం కష్టతరమైన పని కావడం వలన ద్రావిడ విశ్వవిద్యాలయం యుజిసి నెట్/సెట్ పరీక్షలకు ఇచ్చే కోచింగ్‌కు హాజరై సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులమని మాతృభాషలో విద్యనభ్యసించామనే భావనతో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు వారి వారి మాతృభాషల్లో యుపిఎస్సీ పరీక్షలు సైతం రాసి ఐఏఎస్, ఐపీఎస్ తదితర ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తున్న వారిని అదర్శంగా తీసుకుని ముందకు సాగాలని కోరారు. ఈ మధ్య కాలంలో పోటీ ప్రపంచంలో చిన్నతనం నుండే ఆటపాటలు, నృత్యం,విద్య అన్ని రంగాల్లో విద్యార్థినీ విద్యార్థులు గురువుకు మించిన శిష్యులుగా తయారవుతున్నారని తెల్పుతూ ఏ అంశంలోనైనా సాధించాలనే పట్టుదల, సాధన, ప్రణాళిక, క్రమశిక్షణ ఉన్నట్లైతే ఎంతటి విజయాన్నైనా సాధించగలమని తెలిపారు. గతంలో పెద్దలు సాధించిన విజయాలను తెలుసుకుని సమకాలీనంలో తోటి వారు విజయాలు ఎలా సాధిస్తున్నారు? వారి విజయాలకు కారణాలేమిటి? అని పత్రికల ద్వారాను, ఇంటర్వ్యూల ద్వారా తెలుసుకుని విజయంవైపు అడుగలు వేయాలని సూచించారు. పోటీ పరీక్షలకు శిక్షణ పొందే వారు మరియు ప్రతి విద్యార్థి విద్యతో పాటు మానసికోల్లాసానికి వ్యాయామం కూడా ప్రతి రోజూ క్రమం తప్పకుండా చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. రెక్టార్ అచార్య బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ... పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకువాలంటే గ్రామీణ విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళి పట్టణాల్లో చదువుకోవడం అర్థికంగా కష్టంగా ఉండేదన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం వలన ఇటువంటి వారికి అర్థికంగా మేలుకలగడమే కాకుండా అనేక పోటీ పరీక్షలు రాయడానికి అవకాశం ఉంటుందన్నారు. డా.అంజయ్య, డా.శ్యామల, డా.దిలీప్, డా.దుర్గాప్రవీణ్, డా. భూక్య తిరుపతి, డా.కిరణ్ మొదలైన ద్రావిడ విశ్వవిద్యాలయ అధ్యాపకులు కోచింగ్ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అచార్య కనకరత్నం, అచార్య శారద, డా.గణేష్‌మూర్తి, డా.ప్రసాద్‌నాయక్, అంధ్రా బ్యాంక్ మేనేజర్ సైదులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


DRAVIDIAN UNIVERSITY
KUPPAM - 517426
Inauguration of
Coaching Classes for UGC-NET / SET
2017-18
Welcome

